క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన సభ్యులు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ తిరుమల హిల్స్ కాలనీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాలెం నరేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ కవచం రఘు, కోశాధికారిగా కృష్ణ, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణగౌడ్, నరసింహ, సంయుక్త కార్యదర్శులుగా జనార్దనచారి, నీలకంఠం, హరీశ్, బాలకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా భానుచందర్, విజయ్, యశ్వంత్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, సురేష్‌బాబు, ధన్‌రాజ్, రఘునాథ్‌లను నియమించారు. అనంతరం రామాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు పసునూరి భిక్షపతిచారి, మాజీ కార్పొరేటర్ పెండ్యాల నర్సింహులు నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా స్వామ్యాన్ని కాపాడుకుందాం



ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

బడంగ్‌పేట్: భారత రాజ్యాంగాన్ని కేంద్ర ప్రభుత్వం అపహాస్యం చేస్తుందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. గురువారం బాలాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలు, రాజ్యాంగ ప్రతులతో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అర్హులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగురింత పారిజాత, పీసీసీ కార్యదర్శులు అమరేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



మహేశ్వరం: బైక్ ర్యాలీ ప్రారంభిస్తున్న సీఐటీయూ మండల కన్వీనర్ శేఖర్



బడంగ్‌పేట్: ఏఆర్‌సీఐ ఎదుట జెండా ఎగురవేస్తున్న పీసీసీ కార్యదర్శి అమరేందర్‌రెడ్డి

ఐక్యతకు నిదర్శనం మేడే

ప్రపంచ కార్మిక దినోత్సవం 'మేడే'ను గురువారం చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ర్యాలీలు, కార్మిక జెండాలను ఆవిష్కరించి వేడుకలు జరుపుకొన్నారు. మేడే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. హక్కులు, చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలపై ఐకమత్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.



కందుకూరు: నేదునూరులో మాట్లాడుతున్న సీపీఎం నేతలు



పహాడీషరీఫ్: శ్రీరామ కాలనీలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



తుక్కుగూడ: మంఖాల్ పారిశ్రామికవాడలో ర్యాలీ తీస్తున్న ఏఐటీయూసీ నేతలు



మీర్‌పేట: బాలాపూర్ చౌరస్తాలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు



మహేశ్వరం: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు



బడంగ్‌పేట్: అల్మాస్‌గూడలో..



బడంగ్‌పేట్: మల్లికార్జునకాలనీలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న కాలనీవాసులు

ప్రజలకు అందుబాటులో ఉంటా..

- మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్
- కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

బడంగ్‌పేట్: కాంగ్రెస్ పార్టీని మహేశ్వరం నియోజకవర్గంలో బలమైన శక్తిగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులదేనని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెనగారి లక్ష్మారెడ్డి అన్నారు. నిరంతరం ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. గురువారం కార్పొరేషన్ పరిధి సాయినగర్ ఫేస్– 2లో పార్టీ కార్యాలయాన్ని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆయన ప్రారంభించారు. అనంతరం కేఎల్లార్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంలో నియోజకవర్గంలో ఫ్యూచర్ సిటీ ఏర్పాటు పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఫ్యూచర్‌తో ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. పార్టీ బలోపేతానికి నిరంతరం



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కేఎల్లార్

పనిచేస్తున్నవారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు సుభాన్‌యాదవ్, బి.జంగయ్య, మాజీ కార్పొరేటర్లు దర్శన్‌రెడ్డి, బందారి మనోహర్, బాలునాయక్, నాయకులు బాలకృష్ణ, లక్ష్మిశెట్టి మనోహర్, విజయ్‌కుమార్, కుమార్ అరుణజ్యోతి, సమత, ఎస్సీ మీర్‌పేట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కందుకూరు: కందుకూరు జిల్లా పరిషత్ పాఠశాల 2004–05 సంవత్సరం బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఓ రిసార్ట్స్‌లో వారంతా కలిసి సందడి చేశారు. బాల్యం జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులు చంద్రమోహన్‌రెడ్డి, ఆనంద్‌కుమార్, ఆయూబ్, కరుణాకర్, లక్ష్మారెడ్డి, కనకమహాలక్ష్మి, లక్ష్మి, నర్సింహ, బురాన్‌లను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించి, వారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆర్.శేఖర్, ఏ.ఉదయ్, జి.రామకృష్ణ, ఎ.ప్రభాకర్, బి.మహేందర్‌రెడ్డి, కె.ప్రభాకర్‌రెడ్డి, వి.లక్ష్మణ్, బి.విజయ్, ఆర్.రామకృష్ణ, బి.సురేందర్‌రెడ్డి, నాగేశ్వర్, టి.ప్రసాద్, బి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

అనారోగ్యంతో మాజీ కౌన్సిలర్ మృతి

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ కొత్తపేట 3వ వార్డు మాజీ కౌన్సిలర్ అహ్మద్ కసాది అనారోగ్యంతో బుధవారం రాత్రి కన్నుమూశారు. ఎంఐఎం పార్టీకి చెందిన ఆయన గతంలో ఎంపీటీసీ సభ్యుడిగా కూడా సేవలందించారు. ఆయన మృతి చెందారని తెలుసుకున్న ప్రజలు, నాయకులు సంతాపం తెలియజేశారు. బహదూర్‌పురా ఎమ్మెల్యే ముబీన్, చాంద్రాయణగుట్ట డివిజన్ కార్పొరేటర్ అబ్దుల్ వాహబ్, ఎంఐఎం మహేశ్వరం ఇన్‌చార్జి అహ్మద్ సాది, జల్‌పల్లి మాజీ చైర్మన్ అబ్దుల్లా సాదిలు ఆయన పార్థీవదేహానికి నివాళులర్పించారు. గురువారం మధ్యాహ్నం బార్కాస్ జామా మసీద్‌లో ప్రార్థనల అనంతరం కొత్తపేట శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.